విద్యుత్ ప్రజావాణికి స్పందన

- జిల్లాలోని విద్యుత్ కార్యాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ
- పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం


జగిత్యాల: జిల్లాకేంద్రంలోని ట్రాన్స్‌కో ఆఫీసులో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎస్ఈ

జగిత్యాల, జూన్ 17: జిల్లాలోని వివిధ విద్యుత్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణికి విశేష స్పందన లభించిందని జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈ జీ సత్యనారాయణ తెలిపారు. జగిత్యాల జిల్లాలోని 35 సెక్షన్ ఆఫీసులు, 9 సబ్ డివిజన్ ఆఫీసులు, 5 అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసులు, జగిత్యాల, మెట్‌పల్లి డివిజన్ కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు, జగిత్యాల జిల్లా సర్కిల్ ఆఫీస్‌లో, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ ప్రజావాణి నిర్వహించామని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 14 అర్జీలు సమర్పించారని, వీటిని పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తామని ఆయన వెల్లడించారు.

కోరుట్ల: అర్జీ స్వీకరిస్తున్న ఏడీఈ ఆంజనేయరావు

సారంగాపూర్, జూన్17: సారంగాపూర్ ట్రాన్స్‌కో సెక్షన్ ఆఫీసులో ప్రతి సోమవారం నిర్వహించే విద్యుత్ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ సతీశ్ ప్రజలకు సూచించారు. గృహ జ్యోతి, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని పలువురు అధికారులకు దరఖాస్తులు ఇచ్చారు.

కోరుట్ల, జూన్ 17: పట్టణంలోని టీఎస్ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ ఈఆర్వో, సబ్ డివిజనల్ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణికి 9 ఫిర్యాదులు రాగా, మూడింటిని సత్వరమే పరిష్కరించినట్లు ఏడీఈ ఆంజనేయరావు తెలిపారు. కార్యక్రమంలో ఏఎవోబీ వసంత రావు, జేఏవో రాజేశ్, సీనియర్ అసిస్టెంట్ నాంపల్లి, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, ఏఈ శ్యామ్ పాల్గొన్నారు.

పెగడపల్లి జూన్ 17: పెగడపల్లి మండలంలోని పెగడపల్లి, బతికపల్లి సెక్షన్ విద్యుత్ ఆఫీసుల్లో నిర్వహించిన ప్రజావాణిలో రెండు చొప్పున ఫిర్యాదులు అందాయని ఏఈలు శ్రీనివాస్, మధు పేర్కొన్నారు. ఇక్కడ సబ్ ఇంజినీర్లు భాస్కర్, అజయ్ ఉన్నారు.

హోమం చేస్తున్న కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజ

కనుల పండువలా సీతారాముల కల్యాణం

- మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు దంపతుల ప్రత్యేక పూజలు

మెట్‌పల్లి రూరల్, జూన్ 17: బండలింగాపూర్ శివారులోని గండిహనుమాన్ ఆలయ ఆవరణలో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన భారీ శ్రీరాముని విగ్రహ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో సీతారాముల కల్యాణోత్సవాన్ని కనుల పండువలా జరిపించారు. మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు - సరోజ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మెట్‌పల్లి, కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్లు రాణవేని సుజాత, అన్నం లావణ్య, ఎంపీపీ మారు సాయిరెడ్డి, వైస్ ఎంపీపీ పోతుగంటి రాజేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సహస్ర లింగాల దేవాలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల రూరల్, జూన్17: జగిత్యాల రూరల్ మండలం పొలాస సహస్ర లింగాల దేవాలయంలో ఏకాదశిని పురస్కరించుకుని సోమవారం ఆలయంలో మహాశివునికి పంచామృతాభిషేకాలు, అన్నపూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు నలమాసు గంగాధర్, ఆలయ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సౌడాలమ్మ బోనాలు

అమ్మవారికి పూజలు చేస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి జూన్ 17: మండలంలోని నందగిరిలో సోమవారం వైభవంగా సౌడాలమ్మ అమ్మవారికి బోనాలు తీశారు. వేడుకల్లో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకముందు ఆలయ కమిటీ విప్‌ను ఘన స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో నందగిరి విండో చైర్మన్ కర్ర భాస్కర్‌రెడ్డి, నాయకులు రాములు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, గంగమల్లేశం, అశోక్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మహేశ్, శేఖర్‌యాదవ్, తిరుపతి, నందిరెడ్డి, నందిరెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు వీసీ ద్వారా పంటల సాగుపై అవగాహన

- సారంగాపూర్ రైతు వేదికలో కార్యక్రమం

సారంగాపూర్, జూన్17: సారంగాపూర్ రైతు వేదికలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించనున్నామని ఏవో తిరుపతి నాయక్, ఏఈఓ వెంకటేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విత్తనాల ఎంపికపై గేయం, వానకాలం వరిసాగు, వర్షాధార మక్కజొన్న సాగు పద్ధతులపై చర్చ, సేంద్రియ వరి సాగు విధానాలు, సస్యరక్షణ, విత్తన ఎంపిక తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని వెల్లడించారు. రైతులు వినియోగించుకోవాలని కోరారు.

లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలి

జగిత్యాల, జూన్ 17: లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) జిల్లా శాఖ ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు సాధించిన గౌడ విద్యార్థులకు ఎల్ఎల్ గార్డెన్స్‌లో ప్రతిభా పురస్కారాలు అందించారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు మోత్కూరి నారాయణ గౌడ్, రాగుల స్వప్నాగౌడ్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. గోపా రాష్ట్ర అధ్యక్షులు రమేశ్‌గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సాయన్నగౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి సత్యనారాయణగౌడ్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కాసారపు లక్ష్మీనారాయణ గౌడ్ సాయి దినేశ్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం, మెమొంటోలు, భోజన ఏర్పాట్లు చేసినందుకు వారిని జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అభినందించారు. గోపా జిల్లా అధ్యక్షులు దుర్గపు రవీందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్యగౌడ్, కోశాధికారి గుర్రం సత్యనారాయణగౌడ్, ఉపాధ్యక్షులు దుర్గపు శ్రీనివాస్ గౌడ్, సదాశివ్ గౌడ్, మండల బాధ్యులు యాగండ్ల చిరంజీవి గౌడ్, రాయికల్ మండల పొన్నం రమేశ్‌గౌడ్, కోరుట్ల మండల బాధ్యులు వెంకన్న, జగిత్యాల గోపా పట్టణ బాధ్యులు కొత్తకొండ ధీరజ్ గౌడ్ ఉన్నారు.

ప్రతిభా పురస్కారాల ప్రదానం అనంతరం విద్యార్థులతో గోపా బాధ్యులు

'గోపా' నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గ సభ్యులు

పెగడపల్లి,జూన్ 17: పెగడపల్లి మండల గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు సోమవారం ఏకగ్రీవంగా జరిగాయి. మండలాధ్యక్షుడిగా రంగు ప్రభాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నేరెళ్ల గంగాధర్‌గౌడ్, కోశాధికారిగా ఉయ్యాల పరశురాంగౌడ్, ఉపాధ్యక్షులుగా కొండ శ్రీనివాస్‌గౌడ్, బండారి అభిలాష్‌గౌడ్ ఎన్నికయ్యారు. అలాగే ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బాలుసాని సాయికుమార్‌గౌడ్, సంయుక్త కార్యదర్శిగా ఉయ్యాల రాజుగౌడ్, కార్యవర్గ సభ్యులుగా గర్వంధుల శేఖర్‌గౌడ్, రంగు స్వప్నాగౌడ్‌ను ఎన్నుకున్నారు. వీరు జిల్లా కమిటీ సమక్షంలో జగిత్యాల ఎల్జీ గార్డెన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్

- జిల్లావ్యాప్తంగా వేడుకలు
- ఈద్గాలు, మసీదుల్లో ప్రార్థనలు
- పరస్పరం పండుగ శుభాకాంక్షలు

జగిత్యాల: జిల్లాకేంద్రంలోని ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

జగిత్యాల/ మెట్‌పల్లి/ కోరుట్ల/కథలాపూర్/ సారంగాపూర్/కోడిమ్యాల / రాయికల్/ కోరుట్ల రూరల్/మల్లాపూర్/ మేడిపల్లి/పెగడపల్లి/ ఇబ్రహీంపట్నం/ వెల్గటూర్ జూన్ 17: త్యాగానికి ప్రతీకైన బక్రీద్‌ను సోమవారం జిల్లావ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజామున స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ఈద్గాలకు వద్దకు చేరి ప్రత్యేక ప్రార్థనలు(నమాజ్) చేశారు. ఆలింగనం చేసుకుంటూ పరస్పరం పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జగిత్యాలలోని ఈద్గాలో మతపెద్ద ముఫ్తీ నౌషాద్ ఖాస్మి, ఖిలాలో ముఫ్తీ యూనిస్ ఖాజ్మీ మత గురువు ముస్లింలతో ప్రార్థనలు చేయించారు. వేడుకల్లో ముస్లిం మైనార్టీ సంఘం అధ్యక్షుడు ఎండీ బారీ ఉన్నారు. కథలాపూర్‌లో ముస్లిం మైనార్టీ సంఘం ప్రతినిధులు ఎండీ హఫీజ్, హైమద్‌పాషా, ఎండీ సత్తార్, యాకుబ్, ఎండీ రఫీ, రేహన్, సాదుల్లా పాల్గొన్నారు. సారంగాపూర్ మండలం రేచపల్లి, లచ్చక్కపేట, కోనాపూర్, అర్పల్లి, తుంగూర్ గ్రామాల్లోని ఈద్గాలు, మసీదుల్లో ముస్లింలు నమాజు చేశారు. మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపేట, కోరుట్ల లోని అయ్యప్పగుట్ట ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మేడిపల్లి, భీమారం మండలాల్లోని పలు ఈద్గాలు, మసీదుల వద్ద ముస్లింలు నమాజు నిర్వహించారు. జడ్పీ ఉపాధ్యక్షుడు వోద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, రాజరత్నకర్‌రావు ముస్లింలకు విషెస్ తెలియజేశారు. పెగడపల్లి మండలంలో నిర్వహించిన వేడుకల్లో మండల కో-ఆప్షన్ సభ్యుడు రహీం, మైనార్టీ సెల్ మండల నాయకులు షకీల్, జానీ, నబీ, హిమావలీ, హైమద్, గఫూర్, అజీమొద్దీన్, రజాక్, ఇస్లామొద్దీన్ పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నంలోని పలు గ్రామాల్లో బక్రీద్‌ను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వెల్గటూర్ మండలవ్యాప్తంగా బక్రీద్‌ను ముస్లింలు ఆనందోత్సాహల మధ్య జరుపుకున్నారు.

కోరుట్ల: అయ్యప్ప గుట్ట ఈద్గా వద్ద ముస్లింల ప్రార్థనలు

కథలాపూర్: సిరికొండ ఈద్గాలో నమాజు చేస్తున్న ముస్లింలు

జడ్పీ చైర్‌పర్సన్ వసంతను కలిసిన జిల్లా వైద్యాధికారి

దావ వసంతకు పుష్పగుచ్ఛమిస్తున్న జిల్లా వైద్యాధికారి సమీయోద్దీన్

జగిత్యాల, జూన్ 17 : కొత్తగా బాధ్యతలు చేపట్టిన జిల్లా వైద్యాధికారి సమీయోద్దీన్ సోమవారం జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతని జడ్పీ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ ఉన్నారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని సమీయోద్దీన్ కలువగా శుభాకాంక్షలు తెలిపారు.

కుల సంఘాల భవన నిర్మాణానికి భూమిపూజ

మెట్‌పల్లి రూరల్, జూన్ 17: మండలంలోని రాజేశ్వర్‌రావుపేట, సత్తక్కపల్లి గ్రామాల్లో కుల సంఘాల భవన నిర్మాణాలకు బీజేపీ నాయకులు సోమవారం భూమిపూజ చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తన నిధుల నుంచి రూ. ఆరు లక్షలు మంజూరు చేశారని నాయకులు చెప్పారు. కార్యక్రమాల్లో నల్ల వెంకటేశ్వర్లు, జంగిటి శ్రీధర్, కొమ్ముల రాజగోపాల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, పుప్పాల నవీన్, సాగర్, నరేశ్, నర్సయ్య ఉన్నారు.

జిల్లా వైద్యాధికారికి ఘన సన్మానం

కోరుట్ల, జూన్ 17: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జిల్లా వైద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సమియోద్దీన్‌ను వైద్య సిబ్బంది శాలువా, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఇక్కడ సూపర్‌వైజర్ ధనుంజయ్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

మర్రవ్వ ఆలయ నూతన కార్యవర్గం

కథలాపూర్, జూన్ 17: మండలంలోని భూషణరావుపేట శివారులోని అతి పురాతనమైన మర్రవ్వ ఆలయ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జవిడి సంతోష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మామిడిపెల్లి లింగారెడ్డి, కోశాధికారిగా తుమ్మనపెల్లి మహేశ్, కార్యవర్గసభ్యులుగా అంగరి శ్రీకాంత్, చిగుర్ల భూమయ్య, పచ్చిమట్ల గంగాధర్, బైర రాజేశ్, కారంగుల శంకర్, ఎల్ల ధశరథం, ఉశకోల ప్రభాకర్, రాగుట్ల రాజం ఎన్నికయ్యారు. వీరిని గ్రామస్తులు అభినందించారు.

బావిలో దూకి మహిళ ఆత్మహత్య

లక్ష్మి (ఫైల్)

ఇబ్రహీంపట్నం, జూన్ 17: మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మొగిలి లక్ష్మి(60) సోమవారం బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఎన్ని దవాఖానల్లో చికిత్స చేయించుకున్నా ఆరోగ్యం కుదట పడలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో సోమవారం ఉదయం దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన తెలిపారు. భర్త మొగిలి ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

మల్లేశం భార్య జమునకు నగదు అందజేస్తున్న నేతలు

జగిత్యాల, జూన్ 17: ముంబైలో గుండెపోటుతో మరణించిన గొల్లపెల్లి మండలం మల్లన్నపేటకు చెందిన లక్కాకుల మల్లేశం కుటుంబానికి మున్నురూకాపు సంఘం నాయకులు ఆర్థికంగా చేయూతనందించారు. సోమవారం ఆయన భార్య జమున సంఘం నాయకులు భీమా సంతోష్, ఆనంతుల మహేష్ రూ. 20వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, సీనియర్ న్యాయవాది రాచకొండ శ్రీరాములు, బండారి విజయ్, లైశెట్టి వెంకన్న, చిట్ల అంజన్న, కొలగాని మధుసూదన్, జున్ను రాజేందర్, అయ్యోరి సుధాకర్, అత్తినేని శ్రీనివాస్, చీటి లక్ష్మీనారాయణ, నాయకులు అవారి లచ్చన్న, సిద్దెంకి మల్లారెడ్డి, రమేశ్, కల్లెం బాల్‌రెడ్డి, అవారి శ్రీనివాస్, పడాల తిరుపతి, గంగారెడ్డి, మల్లారెడ్డి, భీమ రాము,శంకర్, ముత్యాల మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, లక్కాకుల రాజ మల్లు, రవి, మహేశ్ పాల్గొన్నారు.

నీట్‌లో సత్తా చాటిన విద్యార్థినికి సన్మానం

విద్యార్థిని సిరిని సత్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

మెట్‌పల్లి, జూన్ 16: నీట్ పరీక్షలో 586 ర్యాంకు సాధించిన మెట్‌పల్లి పట్టణంలోని చైతన్య నగర్‌కు చెందిన కోట గౌతమి, నరేశ్ దంతుల కూతురు సిరిని సోమవారం మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు లింబాద్రి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఇక్కడ సంఘం నాయకులు చాడ సురేశ్, కోట కిరణ్ కుమార్, పడిగెల శ్రీనివాస్,ఎల్మి రవి, కొత్త నవీన్, చకినం కేదార్నాథ్ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా..

- కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోరుట్ల, జూన్ 17: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం 2003 - 2006 డిగ్రీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈసందర్భంగా చిన్ననాటి జ్ఞాపకలను నెమరు వేసుకున్న విద్యార్థులు, ఉల్లాసంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గరువులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాసవి, వైస్ ప్రిన్సిపాల్ నరేష్, అధ్యాపకులు చంద్రశేఖర్, వెంకన్న, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురువులతో విద్యార్థులు

ఎస్సీ కమిషన్ మెంబర్‌తో భేటీ

గోదావరిఖని, జూన్ 17: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్‌ను సోమవారం గోదావరిఖనిలో హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవ్‌మెంట్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఇక్కడ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవ్ మెంట్ జిల్లా కమిటీ అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి కనకయ్య, లీగల్‌సెల్ అధ్యక్షుడు కిరణ్, అధ్యక్షురాలు రమ్య యాదవ్ ఉన్నారు.

కేజీబీవీని ప్రారంభించాలి

రామగిరి, జూన్ 17: మండలంలోని పన్నూరు గ్రామం లో రూ.మూడు కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా పాఠశాలను వెంటనే ప్రారంభించాలని బీజేపీ నాయకుడు ముల్మూరి శ్రీనివాస్ కోరారు. పాఠశాల భవనాన్ని సోమవారం సందర్శించారు. పాఠశాల భవన నిర్మాణం పూర్తయి ఏడాది గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోకపోవడం ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి కొత్త భవనంలోకి మార్చాలని డిమాండ్ చేశారు.

హద్దులు వేయాలి

ధర్మారం,జూన్ 17: మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ సర్వే నంబర్ 476 లో క్రీడాస్థలానికి కేటాయించిన భూమికి హద్దులు వేయించాలని స్థానిక ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపులో యూత్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుమ్మడి శివకృష్ణ, సోగాల తిరుపతి, సభ్యులు కలిసి ఆయనకు వినతిపత్రం అందజేశారు.

సోమేశ్వర కొండ వద్ద భక్తులకు అన్నదానం

మల్లాపూర్: అన్నం వడ్డిస్తున్న ఎస్ఐ దంపతులు

అన్నదానం చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి-సరిత

మల్లాపూర్, జూన్ 17: మండల కేంద్రంలోని ప్రసిద్ధి గాంచిన కనక సోమేశ్వరస్వామి ఆలయం వద్ద ఎస్ఐ కిరణ్‌కుమార్-పావనీ దంపతులు సోమవారం భక్తులకు అన్నదానం చేశారు. అంతకు ముందు ఆలయ ప్రధాన అర్చకుడు బల్యపల్లి ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి పాలభిషేకం, జలాభిషేకం, హోమం, తదితర ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం ఎస్ఐ దంపతులను వీడీసీ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఇక్కడ వీడీసీ అధ్యక్షుడు సంగ గంగారాజు, ఎంపీటీసీ-2 మర్రిపల్లి సత్తమ్మ తదితరులు ఉన్నారు.

రాజన్న ఆలయ ఆవరణలో ..

పెగడపల్లి జూన్ 17: పెగడపల్లిలోని స్వయంభూవు శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం మండల కేంద్రానికి చెందిన జిల్లా ఆర్టీసీ హైర్ బస్ ఓనర్స్ గౌరవాధ్యక్షుడు కాసం శ్రీనివాస్‌రెడ్డి-సరిత దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. అంతకుముందు ఆలయంలో వర్షాలు కురువాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి రాంచంద్రం, మాజీ సర్పంచ్ రాజు, మాజీ ఎంపీటీసీ కరుణాకర్‌రావు ఉన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత మొగిలయ్యకు సన్మానం

మొగిలయ్యను సన్మానిస్తున్న మాస్టిన్ సంఘ నేతలు

మల్లాపూర్, జూన్ 17: ఇటీవల పద్మ శ్రీ అవార్డుకు అందుకున్న కళాకారుడు మొగిలయ్యను మాస్టిన్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుద్దుల గంగనర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం హైదరబాద్‌లో సంఘం నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఇక్కడ నాయకులు బుద్దుల రాజు, రాజయ్య ఉన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

మారుతీనగర్, జూన్ 17: జరిమానాలు వేసినా, ట్రాక్టర్లు సీజ్ చేసినా అక్రమంగా ఇసుకను రవాణా కొనసాగుతూనే ఉన్నది. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు పెట్టినా అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను నిల్వ చేసుకుంటున్నారు. చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణ లు వినిపిస్తున్నాయి. మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ శివారు వాగు నుంచి నిత్యం అక్రమంగా వందల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194